Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 168 | Tuesday : 11.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :168 | బుధవారం 11 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను


సంప్రదించండి సెల్ : 9440815774

## నమో యాప్‌లో 15 ప్రశ్నలతో జన్-మాన్ సర్వే




- వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొనిందో తెలుసుకుంటారు.
- ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి

## మళ్లీ కులగణన..



- అధిష్టానం ఆదేశాలతో కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం
- ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మంగళవారం సూచన ప్రాయంగా ప్రకటించారు.
- రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని భావిస్తోంది.



## ప్రధాని మోదీకి ఖర్గే సంచలన లేఖ

- లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ నియామకం ఆలస్యమవుతుండటంపై లేఖ
- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి
- స్పీకర్ తర్వాత లోక్‌సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్‌దే



## మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసింది

- "గత 11 ఏళ్లలో మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసింది
- దేశ భద్రత విషయంలో కేంద్రం వ్యవహార శైలి మారింది
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఇది స్పష్టమైంది.
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- గంజాయి బ్యాచ్‌కి అడ్డుకట్ట వేయాలి: సీఎం చంద్రబాబు
- వంద శాతం మార్పు కనిపించాలి
- మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలి
- నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు.




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వంద శాతం మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి.. ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి - మిగతా3లో



## కాళేశ్వరం కమిషన్ ముందుకు

# కేసీఆర్

- ఇప్పటికే ఈ జ్యుడీషియల్ కమిషన్ ఎదుట ఇరిగేషన్ అధికారులు, మాజీ అధికారులు, మాజీ ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు హాజరు
- కమిషన్ ఏం ప్రశ్నలు వేస్తుంది?
- అందుకు కేసీఆర్ ఏం సమాధానాలు చెబుతారు?
- ఆ తర్వాత ఆయన మీడియా ముందు మాట్లాడతారా?
- ఒకవేళ మాట్లాడితే ఏం మాట్లాడతారు? అన్న ఉత్కంఠ



# రాజకీయాల్లోకి జూనియర్?

- ఎన్నికలు వచ్చినప్పుడల్లా అంశం తెరపైకి జూనియర్ ఎన్టీఆర్ తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది.
- పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు
- అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం - మిగతా3లో



# శ్రీకాళహస్తిలో దొంగల ముఠా అరెస్ట్



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 10:** శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలో దొంగలముఠా అరెస్ట్ టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల ఏ వన్ షేక్ అల్తాఫ్, నిందితుల వయస్సు సుమారు19 సంవత్సరాలు, తండ్రిపేరుబీషేక్ రఫీ,లబీ నగర్,ఎమ్.ఆర్. పల్లి,తిరుపతి జిల్లా, కులం షేక్,వృత్తి: బైక్ మెకానిక్, ఏటు టీ, దుర్గాప్రసాద్, వయస్సు సుమారు 20 సంవత్సరాలు, తండ్రి పేరు మునేంద్ర, నారాయణపురం గ్రామం, శ్రీకాళహస్తి మండలం, కులం, ఎడిగ, వృత్తి కూలీ, ఈ ఇద్దరూ మద్యపానానికి,గంజాయికు అలవాటు పడి,శ్రీకాళహస్తి ,తిరుపతి బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో బైకులు దొంగలించి,వాటిపై ప్రయాణించి ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలోని గొలుసులనులాక్కొని పారిపోతూ, దొంగిలించిన గొలుసులను గుర్తుతెలియని వ్యక్తులకు తక్కువ ధరకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. తిరుపతిజిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు,అదనపు ఎస్పీ అడ్మిన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి పర్యవేక్షణలో,శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి నేతృత్వం లో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద దొంగతనానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొనిఅరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. నిందితుల వద్ద నుండి శ్రీకాళహస్తి 2 టౌన్,ఎస్వీయూ క్యాంపస్, పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన రెండు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు శ్రీకాళహస్తి 2 టౌన్ పరిధిలో రెండు చైన్ స్నాచింగ్లు, శ్రీకాళహస్తి రూరల్ పరిధిలో ఒక చైన్ స్నాచింగ్, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నారు.స్నాచింగ్ చేసిన బంగారు గొలుసులను గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మినట్లు సమాచారం లభించింది. ఈ అరెస్టులో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కన్నలి బ్రదర్స్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్10:** శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కన్నలి బ్రదర్స్. తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామమందు కన్నలి ప్రతాపరెడ్డి కన్నలి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా పది జట్లు పాల్గొన్నాయి.విజేతగా నిలిచిన కల్లిపూడి జట్టుకు 10,000 రూపాయలు, రన్నర్‌గా నిలిచిన కన్నలి హరిజనవాడ జట్టుకు 5,000 రూపాయలు బహుమతిగా అందించిన కన్నలి బ్రదర్స్.

ఊరందూరులో కన్నుల పండుగగా

# ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్10:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జలసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జలబృందమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినవేడుకలు. ముందుగా నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అద్దంకి కిట్టుఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి బాలయ్య బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు మహిళలు, తెలుగుదేశంపార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన బాలకృష్ణ జన్మదిన వేడు కలు. కేక్ కట్ చేసి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్‌గా క్యాన్సర్ బాధితులకు అండగా సేవలందిస్తున్నాడని బాలకృష్ణను కొనియాడిన నేతలు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్, ముని రాజనాయుడు, కంటా రమేష్, ఏర్పడు మండల అధ్యక్షుడు నాగరాజ్ నాయుడు, సుబ్బయ్య, ఆర్ముగం, మహిళలు పాల్గొన్నారు

# వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన కూటమి శ్రేణులు,



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 10:** అన్నమయ్యజిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో రైతులకు అను కూలంగా వేరుశనగ విత్తనాలు తమ తమ గ్రామాల్లో రైతు అందుబాటులోకి తీసుకొచ్చి పంపిణీచేస్తుంది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు,మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు, అగ్రికల్చరల్ అధికారులు డైరెక్టర్లతో కలసి లాంఛనంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ ప్రారంభించారు.ఎకరా భూమి కలిగిన రైతులకు ఒక బస్తా ఐదు ఎకరాలు భూమి కలిగిన రైతులకు రెండు బస్తాలు మేలైన వేరుశనగ విత్తనాలను ఇస్తున్నట్లు తెలిపారు.పురం రామ్మూర్తి మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, తమ ఫోన్ నెంబర్‌తో లింక్ చేసి వ్యవసా యశాఖ కార్యాలయంలో సబ్సిడీతో కూడి న వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని కోరారు.రైతులకు అభివృద్ధిలోనూ, అన్ని విధాల ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నాగప్ప అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ టిడిపి నాయకులు పోలిశెట్టి సురేంద్ర, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, డైరెక్టర్లు అమర్నాథ్ రెడ్డి లక్ష్మీకాంతమ్మ, రమాదేవి, అనురాధ, వనిత, రహంతుల్లా, శివమ్మ, అగ్రికల్చర్ అధికారులు హిమబిందు, నజీర్, రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి షెల్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా తాళ్లూరి శివ

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 10:** చిత్తూరుజిల్లా గంగాధరనెల్లూరు నియోజ కవర్గం పాలసముద్రం మండలం ఆముదాల పంచాయితీ రంగాపురం గ్రామానికి చెందిన శాంతమ్మ చిన్నబ్బనాయుడు దంపతులకు 1983 వ సంవత్సరంలో తాళ్లూరి శివనాయుడు జన్మించాడు.. తాళ్లూ రి శివ నాయుడు విద్యాభ్యాసం.. తాళ్లూరి శివ నాయుడు ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు పాల సముద్రం మండలం ఆముదాల ప్రాథమిక పాఠశా లలో చదువుకున్నారు అలాగే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆముదాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనం తరం ఇంట ర్మీడియట్ చిత్తూరు పిసిఆర్ కళాశాలలో చదువు కున్నారు అలాగే చిత్తూరు పివికేన్ కళాశాలలో డిగ్రీ బి.ఎ పూర్తి చేశారుతా ళ్లూరి శివ చిన్నతనంలో నుంచే విద్యార్థులతో సేవాభావంతో కలిసి మెలిసి ఉంటూ క్రమశిక్షణగా చదువుకు న్నారు. తాళ్లూరి శివ నాయుడు వ్యాపారం.. తాళ్లూరి శివ నాయుడు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చేరుకున్నారు అక్కడ బిల్డర్‌గా పనిచేశారు. అలాగే ప్రకృతి షెల్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తూ సుమారు 300 మందికి ఉపాధి కల్పిస్తు న్నారు.



తాళ్లూరి శివనాయుడు రాజకీయ ప్రవేశం.... తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచే తెలుగుదేశం పార్టీ అంటే ఎంతో అభిమానంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశంపార్టీ అభివృద్ధికిఎంతో కృషి చేశారు పాలసముద్రం మండలంలో క్షేత్రస్థాయి నుంచి మండలస్థాయి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి తెలుగుదేశ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎన్టీఆర్ వర్ధంతి, అలాగే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం సేవా కార్యక్రమాలు చేశారు. తాళ్లూరి శివనాయుడు వివాహజీవితం... గంగాధర్ నెల్లూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నేత్రావతిని పెద్దల నిశ్చయంతో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె పిల్లలు కలరు తాళ్లూరి శివ నాయుడు సేవా కార్యక్రమాలు... తాళ్లూరి శివ చదువుకున్న వయసులోనే విద్యార్థులతో సేవా భావంతో మెలిగేవాడు అలాగే బిల్డర్‌గా ప్రకృతి షెల్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉంటూ అక్కడ పనిచేసే వారికి నిత్యావసర సరుకులు వాళ్ళు కావలసిన అన్ని ఇచ్చేవారు అలాగే కరోనా సమయంలో తాళ్లూరి శివ నాయుడు పంచాయతీ ఆముదాల పంచాయతీలో ఉన్న ఎనిమిది గ్రామాలకు బియ్యం పప్పు నూనె కోడి గుడ్లు, నిత్యవసర సరుకులు ఉచితంగా అందించారు. అలాగే కర్ణాటక తమిళనాడు చిత్తూరు పాలసముద్రం ప్రాంతాల్లో గుడి నిర్మాణానికి విరాళాలు అందించారు ఇలా పలు సేవా కార్యక్రమాలు చేశారు.

# సత్యవేడులో గంగ జాతరకు సర్వం సిద్ధం.

## రేపటి నుంచి రెండు రోజులు పాటు జాతర కోలాహలం

**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్10:** తిరుపతిజిల్లా సత్యవేడుపట్టణంలో గంగ జాతర నిర్వహణకు సర్వంసిద్ధమయ్యాయి.జూన్ 11,12( రేపటి) నుంచి రెండు రోజులు పాటు అంగరంగ వైభవంగా గంగ జాతరను నిర్వహించడానికి జాతరనిర్వా హకులు అన్నిఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ నేపథ్యంలో గంగమ్మ కొలువుతిరే గంగ మిట్ట వద్ద, గాంధీ రోడ్డు పూర్తిగా చలువ పందేళ్లు వేసి విద్యుత్ దీపాలతో అలంక రించారు.ప్రత్యేకంగా అమ్మవారు ఊరే గింపు పూర్తి అయిన తర్వాత కొలువు తీరేంతకు ప్రత్యేకంగా పందిల్లు వేయడం జరిగింది.దీంతోపాటు ఆర్టీసీ బస్టాండ్, శ్రీకాళహస్తి బస్ స్టాప్, నేతాజీ రోడ్డు మలుపు, తదితర ప్రాంతాల్లో అమ్మవారి కటౌట్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టు కుంటుంది. దీంతోపాటు గంగ మిట్ట వద్ద అమ్మవారికి సరాలతో మొక్కులు తీర్చు కో వడానికి ప్రత్యేక క్యూ లైన్, సాధారణ భక్తులకు మరో క్యూలైన్ ఏర్పాటు చేశారు. సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గంగ మ్మ జాతరను పురస్కరించుకొని ఇప్పటికే పట్టణంలో కొందరు విభిన్న వేషధారణల తో పురవీధుల్లో ప్రదర్శించడం భక్తులను మంత్రముగ్ధులను చేస్తుంది.ఈ క్రమంలో మే 11వ తేదీ బుధవారం రాత్రి అమ్మవా రిని అలంకరించిన తర్వాత వాడ వాడలా ఊరేగుతూ భక్తులకుదర్శనం కలగనుంది. పట్టణంలో గంగజాతర ఏర్పాట్లను అడ్వ కేట్ గోపీనాథ్,సోము శెట్టి, ప్రసాద్, రాజేష్, మురళి, సదమయ్య, విజయానంద, కోదండం తదితర



నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు. ప్రశాం తంగా జాతర నిర్వహణకు పోలీసు బందోబస్తు. పట్టణంలో గంగజాతర ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి స్థాని క పోలీసు అధికారులు పటిష్ట మైన పోలీసుబందోబస్తు ఏర్పా టు చేశారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్ సూచనల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దాదాపు 200మంది పోలీసులను బందోబస్తు కోసం ఏర్పాటు చేశామనిస్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళినాయుడు పేర్కొన్నారు. ఇందులో డీఎస్పీ ఒకరు,12 మంది ఎస్ఐలు,3 సిఐలు ఉన్నట్టు ఆయన వివరించారు.ఇప్పటికే వెలుపల ప్రాంతాల నుంచి లారీలు, ట్రిప్పర్లు, సరుకు రవాణా వాహనాలు పట్టణంలో ఒక ప్రవేశించ కుండా దారి మళ్ళించామన్నారు. ఇందులో బాగానే దాసుకుప్పం సబ్స్టేషన్ వద్ద, చెన్నై మార్గంలో తమిళనాడు సరిహద్దు వద్ద, దళితవాడ మలుపు వద్ద, శ్రీకాళహస్తి మార్గంలో పోలీసు బృందాలను ఏర్పాటు చేసి లారీలు రాకుండా కట్టడి చేస్తున్నారు. దీంతోపాటు పాత రికార్డులు ఆధారంగా గుర్తించిన ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చి బైండోవర్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి పేర్కొన్నారు. తొలిసారిగా గంగ జాతరలో పోలీసుల డ్రోన్‌తో నిఘాగతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో గంగమ్మను దర్శించుకోవడానికి, ఆకతాయిల నుండి ఎటువంటి ఇబ్బందులు భక్తులకు తలెత్త కుండా తొలిసారిగా స్థానిక పోలీస్ అధికారులు గంగజాతరలో డ్రోన్ కెమెరాతో నిఘా పెడుతున్నట్టు సిఐ మురళి నాయుడు చెప్పారు.ఇందులో భాగంగానే సిఐ మురళి నాయుడు, ఎస్సై రామస్వామి ఆధ్వర్యంలో సంబంధిత డ్రోన్ పైలట్ డ్రోన్ కెమెరాను పట్టణంలో రిహాల్సు చేశారు. ముఖ్యంగా దొంగతనాలు, మహిళల వెంట పడడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరక్కుండా తొలిసారిగా గంగ జాతరలో డ్రోన్ కెమెరాను పోలీస్ అధికారులు వినియోగిస్తున్నారు.దీనివల్ల భక్తులు నిర్భ యంగా ప్రశాంత వాతావరణంలో అమ్మ వారిని దర్శించుకోవడానికి వీలుపడుతుందని స్థానికుల అభిప్రాయపడు తున్నారు.

# అభివృద్ధిపై విషం కక్కుతున్న వైసీపీ

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 10:** కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలం ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాలనాగులు గత ఐదేళ్ల నీచమైన,అసమర్ధ పాలన నుంచి రాష్ట్రం విముక్తి పొంది, నేడు అభివృద్ధి, శాంతిదిశగా వేగంగా పరుగులు పెడుతోంది.కూటమి ప్రభుత్వ హయాంలో పోలవరంప్రాజెక్టు వేగంగా పురోగమి స్తోంది, అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతోంది,రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయి, యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి, నేరాలు నియంత్రణలో ఉన్నాయి,మహిళలు సురక్షితంగా జీవిస్తున్నారు, ఆర్థికంగా రాష్ట్రం బలోపేతమవుతోంది, కేంద్రం నుంచి సహ కారం సమృద్ధిగా లభిస్తోంది. అన్ని రంగాల్లో రాష్ట్రంముందంజలో ఉంది.అభివృద్ధి, ప్రశాంతం అనేపదాలు నచ్చని వైసీపీ ముఠా విషప్రచారాలు చేస్తూతన రాజకీ యపబ్బం గడుపుకుంటోంది.ప్రజలు ఓటు అనే ఆయుధంతో చెంప దెబ్బ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు.అవినీతి, అక్రమార్జనతో పవిత్రమైన మీడియా రంగంలో కలుపుమొక్కలా సాక్షిమీడియా ఆవిర్భవించి అబద్ధాలే పరమావధిగా నీఛపు రాతలు రాస్తోంది.తప్పుడు కథనాలు, అబద్దపు ప్రచారాలను ప్రజల్లోకి పంపడమే సాక్షి ధ్యేయంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది. శవ రాజకీయమే నైజం,అబద్ధాలను నిజా లుగా సృష్టించడమే అజెండా, డబుల్ గేమ్ ఆడడమేపని,కుల చిచ్చులు రేపడ మే ధ్యేయం, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే వైసీపీ దినచర్య.రాష్ట్రంలో ఎదో జరిగిపోతుందంటూ నిత్యం అబద్దా లతో విద్వేషాలు రెచ్చగొట్టేలా వార్తలని వండి వార్చడం సాక్షిపత్రిక యాజమాన్యానికి దినచర్యగా మారింది.వృద్ధులకు ఇస్తు న్న పెన్షన్ల నుంచి రాష్ట్రానికి వస్తున్న లక్ష కోట్లపెట్టు బడులపైకూడా నీఛపు రాతలు రాస్తూ జర్నలిజం విలువల్ని దిగజారుస్తు న్నారు. తన ఐదేళ్ల అరాచక పాలనలో %చీజ=దీ% ప్రకారం మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదైతే నేరస్తుల్ని శిక్షిం చని జగన్ రెడ్డి తన విష పత్రికతో కూట మి ప్రభుత్వంపై విషప్రచారం చేయడమే అజెండాగా వ్యవహరిస్తున్నాడు..తన అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్నిఅన్ని రంగా ల్లో వెనకపడేసిన జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్స్,విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చాడు.జగన్ రెడ్డి హయాం లో పెంచి పోషించిన గంజాయి,డ్రగ్స్,నాసి రకం మద్యంవల్ల మృగాళ్ళుగా మారిన మగాళ్ల మహిళల పై,చిన్నారులపై అఘా యి త్యాలకు పాల్పడుతుంటే ఆ పాపం జగన్ రెడ్డిదే. జగన్ రెడ్డి ఇంటి సమీపంలో ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా చోద్యంచూసిఇప్పుడు మహిళల రక్షణ గురించి మాట్లాడుతున్నాడు. జగన్ రెడ్డికి అసలు అర్హత ఉందా వైసీపీ హయాంలో ఆగస్టు 15వ తేదీన రమ్య అనే ఎస్సీ యువతిని నడిరోడ్డుపై యువకుడు నరికి చంపినప్పుడు మాట్లా డలేదేం?జగన్ రెడ్డి సొంత నియోజక వర్గంలో దళిత మహిళ నాగమ్మ అత్యాచారానికి గురయితే పట్టించుకోకపోగా ప్రశ్నించిన టీడీపీ దళిత నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించాడు. జగన్‌రెడ్డి పాలనలో రాజమండ్రిలో 16ఏళ్లబాలి కపై ఏడుగురు యువకులు 4రోజుల పాటు అత్యాచారం,విశాఖలో ఎస్సీ బాలి క పై 10 మంది మృగాళ్లు అత్యాచారం, నెల్లూరు జిల్లాలో విదేశీ యువతిపై మృగా ళ్ల దాడి వంటి ఘటనలు,మైనారిటీ విద్యా ర్థిని మిస్బాని వేధించి ఆత్మహత్య చేసు కునేలా చేయడం ఇటువంటి అమానుష ఘటనలు మహిళా భద్రత విషయంలో నిర్లక్ష్యం,మహిళా రక్షణపట్ల వైసీపీ పార్టీ చిత్తశుద్ధి ఏపాటిదో తెలియజేస్తాయి. సొంత చెల్లిని వ్యక్తిత్వ హననం చేస్తూ తన మూకతో తిట్టించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి.పిన్నమ్మ తాళి తెంచిన నేరస్తుల్ని కాపాడుతున్న సైకో జగన్, యువకుడు డ్రైవర్సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి చిన్న వయస్సులో ఉన్న ఆయన భార్య తాళి తెంచిన నేరస్థుని కాపాడుతున్న సైకో జగన్ మహిళలకు ఏం న్యాయంచేస్తాడు? ఫుల్ టైం బెంగుళూరులో గడుపుతూ పార్ట్ టైం రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డిని ప్రజలు ఛీకొట్టినా తీరు మారడం లేదు.అవినీతి,అబద్ధాలకు పుట్టిన పత్రిక సాక్షి వైసీపీ కరపత్రం సాక్షి జర్నలిజం పేరు తో దారుణమైన అసత్యాలు ప్రచారం చేస్తున్నది.విషయాలు ఏ మాత్రం ఖరారు చేసుకోకుండా వార్త పేరుతో విషం చిమ్ము తున్నది. అత్యాచారానికి గురైన బాధితురాలి గుర్తింపు అందరికీతెలిసేలా చేసి జర్నలిజం సూత్రాలను కూడా ఉల్లంఘిం చింది.అత్యాచారం జరిగిన బాధితుల వివరాల పట్ల గోప్యత పాటించాలన్న కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వైసీపీ మాజీ డర్టీ ఎంపీ గోరంట్ల మాధవ్ సూపర్ 1, సూపర్ 2, సూపర్ 3 అని మానవత్వం లేకుండా అత్యాచార బాధితుల పేర్లను మీడియా ముందు బాహాటంగా చెప్పడా న్ని ఏమనాలి?తుచ్చ రాజకీయాలకోసం ఇంత నీచానికి పాల్పడడం అవసరమా జగన్?పరిటాలలో దళిత మైనర్ బాలిక పై జరిగిన అత్యాచార ఘటనలో నింది తులలో ఇద్దరు వైసీపీపార్టీ వారే, నిజాన్ని వక్రీకరించి విష ప్రచారం చేస్తున్న వైసీపీ పార్టీమహిళా భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం కూటమి ప్రభుత్వం మహిళా రక్ష ణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.గడి చిన ఐదేళ్లుగా మహిళలపై జరిగిన నేరాల తీరును పరిశీలిస్తే 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలు, చిన్నారు లపై నేరాలు 10.76 శాతం తగ్గినట్లు గణాంకాలు చెప్తున్నాయి.4988 మిస్సింగ్ కేసుల్ని ఛేదించడం జరిగింది. 1565 మంది యువతులను కాపాడటం జరిగింది. నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన



చర్యలు తీసుకోవడం, నింది తులను అరెస్ట్ చేయటం వంటి చర్యలతో అత్యాచారాలు,కిడ్నాప్లు,వరకట్న సంబం ధిత నేరాలు,వేధింపులు గణనీయంగా తగ్గాయి.'అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుణ్ణి పట్టుకోవ డానికి 20 ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసింది. శిక్షిస్తారనే భయంతో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు.చీరాలలో యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై చంద్రబాబు డీజీపీతో స్వయంగా మాట్లా డటమే కాకుండా హెూంమంత్రిని చీరాల పంపించారు. 48 గంటల్లో నిందితులను అరెస్ట్ చేశారు. పుంగనూరు లో మృతి చెందిన అస్సియా ను వెతకడం కోసం పోలీస్ బృందాలు,రెండు డాగ్ స్క్వాడ్ బృందాలు నాలుగు రోజుల పాటు గాలిం చాయి. ముగ్గురు నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది. హెూమ్ మంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ముఖ్యమంత్రి గారు పాప తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. సత్య సాయి జిల్లాలో జరిగిన అత్తా, కోడళ్ల అత్యాచార ఘటనలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. బద్వేల్ లో ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలో నిందితుడు విగ్నేష్‌ని 24 గంటల్లోనే అరెస్ట్ చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లాలో యువతి పై యాసిడ్ దాడి ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసారు.ప్రభుత్వ ఖర్చుతో బాధితురాలికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.ఇటీవల కడప జిల్లాలో మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడు మహిళలపై, చిన్నారులపై దాడుల నియంత్రణవిషయంలో ప్రభు త్వం అవలంబిస్తున్న కఠిన వైఖరికి భయ పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయా డు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ తో పాటుగా,రాష్ట్ర వ్యాప్తంగా 164 శక్తీ టీమ్ లను ఏర్పాటు చేసింది. కూటమి ప్రభు త్వం ముఖ్యమంత్రి చంద్ర బాబు ఈ ఘట నలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిర్ణీత సమ యంలోనే నిందితులకు కఠిన శిక్షలు పడే లా చర్యలుతీసుకోవడానికి ఆదేశాలిస్తు న్నారు. కానీ జగన్ రెడ్డి, వైసీపీ నేతలు మహిళలకు భద్రత లేదన్నట్టు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. అని ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు తెలియజేశారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో.. గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. సీఎం నిర్వహించిన సమీక్షలో సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**స్పందించిన జాతీయ మహిళా కమిషన్**

అనంతపురం జిల్లాలో యువతి హత్యపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా తీసుకున్న కమిషన్.. హత్య ఘటనపై ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక పంపాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది.



# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

**హైదరాబాద్ :** జూన్ 11, 2025 (బుధవారం) కాళేశ్వరం కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. ఇప్పటికే ఈ జ్యుడీషియల్ కమిషన్ ఎదుట ఇరిగేషన్ అధికారులు, మాజీ అధికారులు, మాజీ ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. కమిషన్ ఏం ప్రశ్నలు వేస్తుంది? అందుకు కేసీఆర్ ఏం సమాధానాలు చెబుతారు? ఆ తర్వాత ఆయన మీడియా ముందు మాట్లాడతారా? ఒకవేళ మాట్లాడితే ఏం మాట్లాడతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా లోపాలు, నిర్మాణ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, వాటి వెనుక దాగి ఉన్న అక్రమాలు వంటి విషయాలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ కమిషన్‌కు భారతదేశపు మొట్టమొదటి లోక్‌పాల్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన పినాకి చంద్ర ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ కమిషన్ ఇప్పటికే వంద మందికిపైగా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లు, రిటైర్ అయిన మాజీ ఇంజనీర్లు, ఆర్థిక శాఖ అధికారులను, కాగ్ (అంఢ) అధికారులతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పరోక్షంగా, ప్రత్యక్షంగా సంబంధం ఉన్న అధికారులను విచారించింది. ఆ తర్వాత మాజీ ఆర్థికమంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను జూన్ 6, 2025న కమిషన్ విచారణ జరిపింది. జూన్ 9, 2025న మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావును విచారణ జరిపింది. ఇక ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జూన్ 11, 2025న విచారణకు రావాలని నోటీసులు పంపింది. అయితే, తొలుత కేసీఆర్‌ను జూన్ 5వ తేదీన హాజరు కావాలని నోటీసులు పంపగా, కేసీఆర్ విజ్ఞప్తి చేయగా జూన్ 11వ తేదీకి విచారణను వాయిదా వేసింది. అధికారులను విచారణ జరిపిన సమయంలో, కాళేశ్వరం ప్రాజెక్టు కీలక నిర్ణయాలన్నీ నాటి సీఎం కేసీఆర్ వద్దే జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే తాము పని చేశామని చెప్పడంతో కమిషన్ కేసీఆర్‌ను విచారణ జరపాలని నిర్ణయించి, ఆ మేరకు నోటీసులు జారీ చేసింది.ప్రపంచంలో అరుదైన ఇంజనీరింగ్ అద్భుతమని బీఆర్‌ఎస్ ప్రచారం చేయగా, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి బ్యారేజీ (మేడిగడ్డ)లోని ఏడో బ్లాక్‌లోని 16 నుంచి 21 పిల్లర్లు కుంగిపోయాయి. దీంతో బ్యారేజీలోని కొంత భాగం దెబ్బతిని, నీరు లీక్ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఔఆూం) అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో కూడా లోపాలు ఉన్నాయని చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీలో ఉన్న డిజైన్, నిర్మాణ లోపాలు అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీలలో కూడా ఉన్నట్లు ఔఆూం గుర్తించింది. ఈ బ్యారేజీలలో కూడా "డిస్ట్రెస్ కండిషన్స్" (నష్టం సూచనలు), లీకేజీలు కనిపించాయని పేర్కొంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద మానవ నిర్మిత విపత్తు అని ప్రకటన చేసింది. దీనిపై జ్యుడీషియల్ కమిషన్ ద్వారా విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది.అయితే, దీనిపై బీఆర్‌ఎస్ నేతలు ఎదురు దాడికి దిగారు. కాళేశ్వరం తెలంగాణకు జీవనాడి అని, తమ పార్టీని అప్రతిష్ట పాలు చేసే కుట్రగా మాజీ మంత్రి హరీశ్ రావు కమిషన్ ఎదుట హాజరైన అనంతరం వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్‌ను అప్రతిష్ట పాలు చేసే కుట్రగా అభివర్ణించారు. భాక్రానంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులను దశాబ్దాలుగా పూర్తి చేయలేకపోయిన కాంగ్రెస్ పార్టీ, అతి తక్కువ కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారన్న దుగ్ధతో ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పార్టీల మధ్య రాజకీయ యుద్ధానికి తెర లేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట ఏం మాట్లాడతారు? ఆ తర్వాత మీడియాతో మాట్లాడతారా? ఏం మాట్లడాతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యేందుకు బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ చాలా హోం వర్క్ చేశారు. పలు సార్లు కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఇంజనీర్లు, నీటి పారుదల రంగ నిపుణులు, మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావుతో సమావేశమై చర్చించారు. నాడు ప్రాజెక్టు ప్రణాళిక దశ నుంచి పూర్తయ్యే వరకు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకున్నారు. రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలన్న అంశంపైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోను, హరీశ్ రావుతోను చర్చించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ చేసిన విచారణ అంశాలు, ఇప్పటివరకు జరిగిన పరిణమాల వివరాలు, కమిషన్ ఎదుట హాజరయినప్పుడు హరీశ్ రావును సంధించిన ప్రశ్నలు- వాటి సమాధానాలపైన చర్చ జరిగినట్లు సమాచారం. విచారణకు హాజరయ్యే ముందు అంటే బుధవారం మరో దఫా తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో చర్చించిన తర్వాత బీఆర్‌కే భవన్‌లోని కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు.



# సీనియర్లకు అంటే భయమా?

**హైదరాబాద్ :** ప్రభుత్వం సమర్థంగా నడవాలంటే వ్యవస్థల్లో సమర్థులైన వారు ఉండాలి. ముఖ్యంగా మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఉండటంతో పాటు వారంతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాల్సి ఉంది. లేకపోతే పాలనపై ప్రభావం పడుతుంది. పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోకపోతే రాజకీయంగానూ విమర్శలు వస్తాయి. ముఖ్యమంత్రిగా పట్టు లేదని.. అందుకే మంత్రి పదవుల్నీ ఇవ్వలేకపోతున్నారని అంటారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురవుతోంది. తెలంగాణ కేబినెట్‌లో మొత్తం పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. వీరిలో పన్నెండు మంది మాత్రం ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏడాదిన్నర కిందట ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరు స్థానాలను ఖాళీగా ఉంచారు. వాటిని చూపించి ఎంపీ ఎన్నికల్లో ఆశావహుల్ని పరుగులు పెట్టించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా పెట్టించారు. కానీ ఫలితం ఎనిమిది సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎఫెక్ట్ తో పాటు.. మంత్రి పదవుల రేసు తీవ్రంగా ఉండటంతో ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ ఊహించనంతగా ఉంది. ఎవరికి ఇచ్చినా మరొకరు తిరుగుబాటు చేస్తారన్న భయంతో మూడు పదవుల్ని ఖాళీగా ఉంచి మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సీఎం ప్రధాన విధి. అ?యతే ఇప్పటి వరకూ హోం, హోంశాఖ వంటి ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. పేరుకు ముఖ్యమంత్రి చూస్తారు కానీ ఆయనకు అంత తీరిక ఉండదు. మంత్రుల్లేని శాఖలన్నమాట. అలాంటి కీలకమైన శాఖలకూ మంత్రులు లేకపోవడం సీఎం విధి నిర్వహణలో సమస్యలు తెచ్చి పెడుతుంది. అందుకే పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం సీఎం వైఫల్యమేనంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నా.. మొత్తం మంత్రి వర్గాన్ని సిద్ధరామయ్య ఏర్పాటు చేసుకున్నారని కొంత మంది గుర్తు చేస్తున్నారు. మంత్రి పదవుల కోసం పోటీ అనేది సహజంగానే ఉంటుంది. కేబినెట్ మంత్రులపై కసరత్తు జరిగినప్పుడు కేవలం ఒక్కటి మాత్రమే ఖాళీగా ఉంచి ఐదు పదవుల్ని భర్తీ చేయాలనుకున్నారని.. వివాదాస్పదమైన ఒకరిద్దరు మంత్రుల్ని తప్పించి.. కొత్త వారికి చాన్సివ్వాలనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి పరిస్థితులు కనిపించలేదు. తీవ్రంగా మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారికి చాన్స్ దక్కలేదు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మూడు పదవులు దక్కాయి కానీ.. గ్రేటర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఒక్క పదవి కూడా లేదు. ఇలా సమీకరణాలను చూసుకోలేకపోవడం.. పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం రేవంత్ రెడ్డికి సమస్యగా మారింది. ఆయన పాలనపై , పార్టీపై, ప్రభుత్వంప పట్టు సాధించలేదనడానికి నిదర్శనమని అంటున్నారు.

**కలిసొచ్చిన సామాజిక వర్గాలు**

తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని తెలంగాణ మంత్రి పదవులు వరించాయి. సామాజిక సమీకరణాలు, ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇలా అనే విషయాలు పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా ముగ్గురికి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించింది. తాజాగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సర్పంచ్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే అయి.. తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర మంత్రి అయ్యారు.తెలంగాణలో 119 నియోజకవర్గాలు, ఒక గవర్నర్ నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేతో కలిపి 120 స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర కేబినెట్ లో మొత్తం 18 మందికి చోటు కల్పించవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా కేబినెట్ విస్తరణలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించింది. బీసీల్లో మొత్తం 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా, అత్యధిక జనాభా, ప్రాబల్యం ఉన్న సామాజికవర్గం కావడంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి తెలంగాణ కేబినెట్ బెర్త్

**ఆందోళనలకు దిగుతున్న సీనియర్లు**

భోధన్ శాసనసభ్యుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉన్నారు. సుదర్శన్ రెడ్డిని మంత్రిని చేయడానికి రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో హస్తిన వెళ్లిపోయారు. గట్టిగా సిఫారసు కూడా చేశారు. అయినప్పటికీ అధిష్టానం రేవంత్ రెడ్డి మాట పట్టించుకోనట్టు తెలుస్తోంది. సుదర్శన్ రెడ్డిని పక్కనపెట్టి.. సామాజిక సమతూకంతో బీసీ, ఎస్సీ లకు మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించి.. దానిని అమలులో పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవంగా ఈ పరిణామం సుదర్శన్ రెడ్డి ఇలాంటి వారికి మింగుడు పడడం లేదని ఆయన వర్గీయులు అంటున్నారు. అందువల్లే మంగళవారం బోధన్ బందుకు వారు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాలి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి అనేక సందర్భాలలో మంత్రి పదవులు ఆశించి భంగపడిన సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారితో చర్చలు జరిపారు. భవిష్యత్తులో జరిగే విస్తరణలో ప్రాధాన్యం కల్పిస్తామని మాట ఇచ్చారు. ఆ సమయంలో వారు మీనాక్షి మాట విన్నప్పటికీ.. ఆ తర్వాత మళ్లీ అలకపాన్పు ఎక్కారు.ఇక మల్ రెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో కీలక వ్యాఖ్యలు చేశారు.. క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టు తగ్గిపోతోందని.. వాస్తవంగా ఏం జరుగుతుందో తెలుసుకునే బాధ్యతను అధిష్టానం చేయలేకపోతుందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఒక రకంగా రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.. అయితే ఆయన వేరే దారి చూసుకుంటారా? లేక మలి దశ విస్తరణలో మంత్రి పదవి దక్కించుకుంటారా అనేది చూడాల్సి ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా అధిష్టానం పై ఆగ్రహంగా ఉన్నారు. మంత్రి పదవి వస్తుందని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నారు. ఢిల్లీ పెద్దలతో కూడా సంప్రదింపులు జరిపారు. శుభవార్త వస్తుంది అనుకుంటున్న తరుణంలో ఊహించని విధంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో అధిష్టానం పై ఆయన ఒక రకమైన అసంతృప్తి భావనతో ఉన్నారు. తనను అధిష్టానం మంత్రి పదవికి పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మంత్రి పదవులు లభించిన వారు మాత్రం ఆనందంగా ఉన్నారు. తమ అనుచరులతో సంబరాలు జరుపుకుంటున్నారు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.. ఇప్పటికే ఓ కీలక నాయకుడు ఢిల్లీ వెళ్ళిపోయారు.

## రాజకీయాల్లోకి జూనియర్?

-మొదటిపేజీ తరువాయి

పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## స్కూళ్లలో రేషనలైజేషన్ రచ్చ

**మెదక్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకోవాలని, ఇది జూన్ 13వ తేదీ లోపు పూర్తి చేయాలని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులపై ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.బడుల్లో ఏటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ సమయంలో సర్దుబాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోతామని చెబుతున్నారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని, కనీసం జూన్ 30 వరకు వచ్చిన ప్రవేశాల ఆధారంగా సర్దుబాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. మొదటి ప్రాధాన్యం పంచాయతీ పరిధి, తర్వాత స్కూల్ కాంప్లెక్స్, ఆ తర్వాత మండలం, అనంతరం జిల్లా పరిధిలో సర్దుబాటు చేసుకోవచ్చు. వీటితో పాటు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలనే నిబంధనలున్నాయి.పరస్పర బదిలీలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశమివ్వొద్దు. ఈ ప్రక్రియలో గత యూడైస్ వివరాలను ప్రాతిపదికగా తీసుకోనున్నారు. 10 మందిలోపు విద్యార్థులున్న పాఠశాలకు ఒకరు, 60లోపు ఇద్దరు, 90లోపు ముగ్గురు, 120లోపు నలుగురు, 150వరకు ఐదుగురు, 200లోపు విద్యార్థులుంటే ఆరుగురు ఉపాధ్యాయులుండాలని, 200 దాటిన తర్వాత ప్రతి 40మందికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రవేశాలు పెంచేందుకు కసరత్తు...

ఈ ఏడాది బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. తమ కృషితో ప్రవేశాలు చాలవరకు పెరుగుతాయని ఆశాభావంతో ఉన్నారు. పలు గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు బడులకు పంపబోమని తీర్మానాలు సైతం చేయించారు. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం 60 మంది విద్యా ర్థులుంటే ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారు. ఇది ఆచరణలో అసాధ్యమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఒకటి నుంచి ఐదోతరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులను ఇద్దరు ఎలా బోధిస్తారని, విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుందని ఉపాధ్యాయవర్గాలు వాదిస్తున్నాయి. బోధనతో పాటు అనేక రిపోర్టులు, నివేదికలు సిద్ధం చేయాల్సి ఉంటుందని, వాటికే ఒకరు సరిపోతున్నారని చెబుతున్నారు.విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో పదోన్నతులు, బదిలీలు, నూతన డీఎస్సీతో పాటు 2008 అభ్యర్థులను తాత్కాలిక ప్రాతి పదికన తీసుకోవడంతో సర్దుబాటు ఆవశ్యకత అంతగా లేకపోవచ్చనే వాదన ఉంది.

సర్దుబాటు ప్రక్రియ వాయిదా వేయాలి...

సుంకరి కృష్ణ, పీఆర్టీయూ మెదక్ జిల్లాఅధ్యక్షుడు

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వులు జూన్ నెలాఖరు వరకు వాయిదా వేయాలి. వేసవి సెలవుల్లో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాం. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జూన్ 18 వరకు బడిబాటలో నూతన ప్రవేశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నాం. జూన్ చివరి వరకు ఎన్రోల్మెంట్ ఆధారంగా చేసుకుని సర్దుబాటు ప్రక్రియ చేపడితే ఫలితం ఉంటుంది.

సర్దుబాటు చేస్తాం...

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఉపాధ్యాయ సంఘాల నుండి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమం పూర్తవగానే విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేస్తాం. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఈనెలాఖరు వరకు విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేసే అవకాశం ఉంది.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్..

**డీపీఆర్ సిద్ధం చేయాలని కేబినెట్ సబ్‌కమిటీ ఆదేశం**

**హైదరాబాద్:** హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది.



సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ సచివాలయాలు తనిఖీ

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 10:**

కుప్పం పట్టణంలోని 1నుండి 5 సచివాల యాలు తనిఖీచేస్తూ ఈ నెల 21వ తారీ కున యోగాంధ్ర స్థలాల ఏర్పాట్లును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివా సరావు కుప్పం పురపాలకసంఘం పరిధిలోని కుప్పంపట్టణం 1నుండి 5 సచివాలయాలు మంగళ వారం రోజుఉదయం కమిషనర్ తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సి పల్ పరిధిలో రైస్ కార్డులను ఆన్లైన్ చేయుట మరియు ఇతర సర్వీసులు గురించి సచివాల య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రైస్ కార్డు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలని సచివాల సిబ్బంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ వాట్సప్ గవర్నర్ సేవలు అందించుటకు ప్రయత్నం చేయాలని సూచించారు. సచివాలయం పరిధిలో సిబ్బంది. హాజరు, ఇతర రికార్డులను పరి శీలించారు., పురపాలక పరిధిలోని 3 సచి వాలయములలో (కుప్పం - 3, కుప్పం-5 సామగుట్టపల్లి) ఆధార సెంటర్లు ఏర్పాటు చేసామని ప్రజలుదీన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈనెల 21వ తారీకున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు100 ప్రదేశాలు ఎంపిక చేసామని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యం

**రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు..**
**సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు**
**ఏడాది పాలన పై స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 10:** కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీసు కొస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కూటమి ప్రభుత్వంఅధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగు లు నింపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఇప్పటికే కేంద్ర నుంచి వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించి, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించి., ఏపీ ప్రగతికి బాటలు వేసారని ఆయన తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు.,ఎన్నో పరిశ్రలను రాష్ట్రానికి తీసుకొచ్చి,శంకుస్థాపనలు చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కిం దన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతిని సాధిం చామని .., భవిష్యత్తులో ప్రజలుశ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తామని.చెప్పడా నికి తాను గర్వపడుతున్నట్లు చిత్తూరు ఎంపి ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతకు ఇదో నిదర్శనమన్నారాయన

# పోస్టాఫీసులో సూపర్ స్కీమ్.. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే లక్షాధికారి కావచ్చు!




ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే.. ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితమైన, గొప్ప రాబడిని ఇచ్చే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అందుకే మీరు కూడా ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు మీకు గొప్ప ఎంపికగా ఉంటాయి. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీకోసం ఒక బలమైన నిధిని సృష్టించుకోవచ్చు. పోస్టాఫీస్ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుం ది. అందుకే అందరూ జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం అంటే పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల చీూజ ని పెట్టుబడికి ఉత్తమమైనదిగా భావిస్తారు. పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు కేవలం ఐదు సంవత్సరాలలో మీ కోసం మంచి నిధిని నిర్మించు కోవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దాదాపు రూ.5 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పథకం పెట్టుబడిదారులకు మంచి వడ్డీని ఇవ్వడానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ పథకం దాని రాబడి, ప్రయోజనాల కారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా ఉంది. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి పెట్టడానికి, మీరు ఏదైనా పోస్ట్ ఆఫీస్ పథకంలో కనీసం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడంపై, పెట్టుబడిపై వార్షికంగా 7.7 శాతం వడ్డీని ఇస్తున్నారు. ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే తిరిగి పొందగలరు. మీరు వడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశాన్ని కోల్పోవచ్చు. మీరు 1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు 1.45 లక్షలు లభిస్తాయి. ఈ పథకంలో, మీరు మీ పిల్లల పేరు మీద కూడా సులభంగా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం నిబంధనల ప్రకారం, మీరు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఖాతా తెరిస్తే, తల్లిదండ్రులు ఖాతాను నిర్వహిస్తారు. పోస్టాఫీసులోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో 5 సంవత్సరాల పాటు ఒకేసారి రూ. 5 లక్షలను డిపాజిట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందవచ్చు. దీనిపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%. ఈ పథకంలో ప్రతి సంవత్సరం మీ డిపాజిట్ మొత్తానికి వడ్డీ జోడిస్తారు. తరువాతి సంవత్సరంలో మీరు ఆ పెరిగిన మొత్తంపై వడ్డీని పొందుతారు. ఉదాహ రణకు మొదటి సంవత్సరంలో 5 లక్షలపై రూ.38,500 వడ్డీ మొత్తాన్ని రూ.5,38,500. అదేవిధంగా ప్రతి సంవత్సరం వడ్డీని జోడించడం ద్వారా 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మొత్తం రూ.7,24,513 అవుతుంది. మీరు మొత్తం రూ.2,24,513 నికర లాభం పొందవచ్చు.

## ప్రైవేట్ ఆస్పత్రిలో కడ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 10:**

ప్రైవేట్ ఆస్పత్రిలో కడ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ కుప్పంపట్టణం ప్యాలెస్ రోడ్‌లో ఉన్న ఏఆర్ హాస్పిటల్లో మంగళవారం సాయంత్రం కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్ ఆకస్మికతనికి నిర్వహించారు. ఆస్పత్రి నిర్వహణకు సంబంధించి ఇక్కడ వైద్యంచేస్తున్న వ్యక్తి గురించి ఆరా తీయగా ఇక్కడ వైద్యంచేస్తున్న వ్యక్తినకిలీ డాక్టర్ అని తేలింది. దీంతో ఆసుపత్రిని సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కడ ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కుప్పం డి.ఎస్.పి పార్థసారథి కడ సలహా మండల సభ్యులు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు కుప్పంఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.




# క్రీడల్ని ప్రేమించే నగరంలో తొక్కిసలాట.. నా మనసుకెంతో బాధగా ఉంది!




భారత క్రీడా చరిత్రలో రెండో అతిపెద్ద ప్రమాదమైన చిన్నస్వామి తొక్కిసలాటపై రాహుల్ ద్రవిడ్ స్పందించాడు. జూన్ 4 బుధవారం జరిగిన ఈ ఘటనలో 11 మంది మరణించడం తనను ఎంతగానో బాధించిందని అన్నాడీ లెజెండ్. చిన్నస్వామి తొక్కిసలాటను దురదృష్టకరమైనదిగా పేర్కొన్న ద్రవిడ్.. తమ అభిమాన జట్టు విక్టరీ పరేడ్‌ను చూద్దామని వచ్చిన ఫ్యాన్స్ అసువులు బాయడం తన మనసును చాలా బాధిస్తోందని అన్నాడు. 'క్రీడల్ని ఎంతగానో ప్రేమించే నగరం బెంగళూరు. నేను అక్కడి నుంచే వచ్చాను. అక్కడి ప్రజలు క్రికెట్ ఒక్కటే కాదు అన్ని ఆటల్ని చాలా ఇష్టపడుతారు. ఫుట్‌బాల్ జట్టు అయినా.. కబడ్డీ జట్టు అయినా సరే చాలా మద్దతిస్తారు. ఆర్సీబీ అయితే చాలా పాపులర్. ఎక్కువమంది అభిమానులున్న జట్టు కూడా. అలాంటి సిటీలో ఇంత దారుణం జరగడం దురదృష్టకరం. తొక్కిసలాట విషయం తెలిసి షాకయ్యాను. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వాళ్లకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ ప్రమాదంలో గాయపడిన వాళ్లు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా' అని ద్రవిడ్ వెల్లడించాడు.

**బెంగళూరుకు వలస**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జన్మించాడు రాహుల్ ద్రవిడ్. వాళ్లది మరాఠీ బ్రాహ్మణ కుటుంబం. అతడి చిన్నతనంలోనే వాళ్ల కుటుంబం బెంగళూరుకు వలస రావడంతో అతడు అక్కడే పెరిగాడు. దాంతో, ద్రవిడ్ దేశవాళీ క్రికెట్‌లో కర్నాటక తరఫున అరంగేట్రం చేశాడు. అందుకే.. అతడికి బెంగళూరు అంటే చాలా ఇష్టం. పైగా ఐపీఎల్ ఆరంభంలో అతడు ఆర్సీబీకి ఆడాడు. ప్రస్తుతం ఈ దిగ్గజ క్రికెటర్ రాజస్థాన్ రాయల్స్ (%=ఖుయిుర్‌ష్రఅ =శీఖుశ్రీం%) జట్టుకు హెడ్‌కోచ్‌గా సేవలందిస్తున్నాడు.

**2.5 లక్షల మంది రాకతో..**

ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి కప్ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18వ సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై జయభేరి మోగించి తమ ఐపీఎల్ ట్రోఫీ కలను సాకారం చేసుకుంది. తమ అభిమాన జట్టు విజేతగా నిలవడంతో బెంగళూరు అభిమానులు పొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆర్సీబీ విక్టరీ పరేడ్‌కు పెద్ద సంఖ్యలో కదిలారు. అయితే.. చిన్నస్వామి స్టేడియం సామర్థ్యం 35 వేలు కాగా.. దాదాపు 2.5 లక్షల మంది వచ్చారు. దాంతో.. పోలీసులు అభిమానులను అదుపు చేయలేకపోయారు. సాయంత్రం ఒక్కసారిగా మైదానం గేట్లు తెరవడంతో ఫ్యాన్స్ భారీ కేడ్లు ఎక్కిమరీ లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా.. 56 మంది గాయపడ్డారు. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేసిన కర్నాటక సర్కారు న్యాయ విచారణకు ఆదేశించింది. కర్నాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ కంపెనీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోడం.. భద్రతాపరమైన ఏర్పాట్లు చేయకపోవడమే ఈ తొక్కిసలాటకు ఒక కారణం. దాంతో.. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ సెక్రటరీ ఏ శంకర్, కోశాధికారి ఈఎస్ జైరామ్‌లు తమ పదవులకు రాజీనామా చేశారు. అంతేకాదు.. తొక్కిసలాట విషయమై ఆర్సీబీ యాజమాన్యంపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే.

## టీమిండియావైపు దూసుకొస్తున్న నయా ఫాస్ట్ బౌలింగ్ సంచలనం



తమిళనాడుకు చెందిన 17 ఏళ్ల నయా ఫాస్ట్ బౌలింగ్ సంచల నం ఆర్ డి ప్రణవ్ రాఘవేంద్ర తనకు మాత్రమే సాధ్యపడు తున్న అసాధారణ వేగంతో బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నాడు. ఇటీవల జరిగిన ఓ టోర్నీలో గంటకు 147.3 కిమీ వేగంతో బంతిని సంధించి వార్తల్లో నిలిచాడు. భారత అండర్-19 క్రికెట్ చరిత్రలో ఇదే అత్యంత వేగవంతమైన బంతిగా రికార్డైంది. గత కొంతకాలంగా ప్రణవ్ ఇంచుమించు ఇదే స్పీడ్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నాడు. ప్రణవ్ ఇదే కొనసాగిస్తే త్వరలో గంటకు 150 కిమీ స్పీడ్‌ను కూడా అందుకునే అవకాశం ఉంది. భారత ఫాస్ట్ బౌలింగ్‌కు సంబంధించి గంటకు 150 కిమీ స్పీడ్ అనేది చాలా అరుదైన మైలురాయి. భారత ఫాస్ట్ బౌలర్లు ఈ స్పీడ్‌ను అంత ఈజీగా అందుకోలేరు. ఇప్పటివరకు మనం చూసిన వారిలో ఉమ్రాన్ మాలిక్, మయాంక్ యాదవ్ వంటి వారు ఈ స్పీడ్ పరిసరాల్లోకి చేరారు. ఈ స్పీడ్‌ను చేరుకోవడం? ఓ ఎత్తైతే, దీన్ని నిలకడగా ప్రదర్శించడం మరో ఎత్తు. దీన్ని మెయింటైన్ చేయడం చాలా కష్టం. స్పీడ్‌ను సాధించే క్రమంలో తీవ్రమైన గాయాలవుతుంటాయి. ఒక్కోసారి కెరీర్‌లే అర్ధంతరంగా ముగిసిపోతుంటాయి. తాజాగా ఈ స్పీడ్‌ను అందుకొని, మెయింటైన్ చేయగల సామర్థ్యమున్న ఫాస్ట్ బౌలర్‌గా ప్రణవ్ కనిపిస్తున్నాడు. 150 కిమీ వేగాన్ని అందుకున్న వారిలో ప్రణవ్ అతి పిన్న వయస్కుడు. రెండేళ్లలో ప్రణవ్ 130 నుంచి 147 కిమీ వరకు వేగాన్ని పెంచుకోగలిగాడు. ఇదే అతనిపై అంచనాలను పెంచుతుంది. త్వరలో ఇంగ్లండ్‌లో పర్యటించబోయే భారత అండర్-19 జట్టుకు ఎంపికైన ప్రణవ్.. అదే పర్యటనలో గంటకు 150 కిమీ వేగాన్ని అందుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని అతని చూసిన వారంటున్నారు. ఈ చెన్నై స్పీడ్ గన్ ఇంగ్లండ్ పర్యటనలో రెండు టెస్టులు, ఐదు వన్డేలు ఆడనున్నాడు. ఈ సిరీస్‌లు జూన్ 27 నుంచి మొదలుకానున్నాయి. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణలో ఉన్న ప్రణవ్ తన భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడుతూ ఇలా అన్నాడు. నాకు వేగంగా బౌలింగ్ చేయడమంటే చాలా ఇష్టం. రాకాసి బౌన్సర్లతో బ్యాటర్లను భయపెట్టడాన్ని చాలా ఇష్టపడతాను. విపరీతమైన వేగంతో బ్యాటర్ల గ్లోవ్స్‌ను టార్గెట్ చేస్తుంటే చాలా గొప్పగా అనిపిస్తుంది. ఈ స్పీడ్‌ను కొనసాగించేందుకు ఖచ్చితత్వంతో సహా చాలా అంశాలపై పని చేయాలి. టీమిండియాకు ఆడటమే నా లక్ష్యమని అన్నాడు.

# స్పోర్ట్స్

## టీమిండియా జాక్‌పాట్.. పాపం పాకిస్థాన్!




ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) విజేత ఎవరో తేలిపోయే సమయం ఆసన్నమైంది. లండన్‌లోని లార్డ్స్ మైదానంలో బుధవారం నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టైటిల్ కోసం బరిలోకి దిగనున్నాయి. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే ఈసారి విజేతకు రెండింతల ఎక్కువ ప్రైజ్‌మనీ దక్కుతుంది. టెస్ట్ క్రికెట్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రైజ్‌మనీని భారీగా పెంచింది ఐసీసీ. డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచే జట్టుకు ఈసారి 3.6 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 30.8 కోట్లు) ప్రైజ్‌మనీ సొంతమవుతుంది. రన్నరప్‌కు 2.1 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 17.9 కోట్లు) నగదు బహుమతి అందుతుంది. హ్యాట్రిక్ ఫైనల్ మిస్సయి 3వ స్థానంలో నిలిచిన టీమిండియా కూడా భారీగానే ప్రైజ్‌మనీ అందుకోబోతోంది. మూడో స్థానంలో నిలిచినప్పటికీ గత రెండు ఎడిషన్ల విజేతల కంటే ఎక్కువ సొమ్మును భారత్ దక్కించుకోబోంది. 1.44 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 12.34 కోట్లు) నగదు బహుమతి పొందనుంది. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో నిలిచిన న్యూజిలాండ్‌కు 1.2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 10.26 కోట్లు) ప్రైజ్‌మనీ వస్తుంది.

**పాపం పాకిస్థాన్!**

పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిస్థితి రానురాను మరింత దయనీయంగా తయారవుతోంది. డబ్ల్యూటీసీ సైకిల్ 2023-2025లో పాక్ టీమ్ చివరి స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో బంగ్లాదేశ్, వెస్టిండీస్ కన్నా తక్కువ మొత్తం ఆ జట్టుకు దక్కుతుంది. బంగ్లాదేశ్ 7.2 లక్షల డాలర్లు (దాదాపు రూ. 6.16 కోట్లు), వెస్టిండీస్ 6.1 లక్షల డాలర్లు (సుమారు రూ. 5.21 కోట్లు) నగదు బహుమతిగా అందుకోనున్నాయి. పాకిస్థాన్‌కు దాదాపు 4.1 కోట్ల రూపాయల (4.8 లక్షల డాలర్లు) నగదు మాత్రమే దక్కనుంది. పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ 7, వెస్టిండీస్ 8 స్థానాల్లో నిలవగా, పాకిస్థాన్ చివరిదైన 9వ స్థానంలో ఉంది. డబ్ల్యూటీసీ సైకిల్ 2023-2025 పాయింట్ల పట్టికలో ఇంగ్లండ్, శ్రీలంక ఐదారు స్థానాల్లో నిలిచాయి. ఇంగ్లండ్ 9.6 లక్షల డాలర్లు (సుమారు రూ. 8.21 కోట్లు), శ్రీలంక 8.4 లక్షల డాలర్లు (దాదాపు రూ. 7.18 కోట్లు) నగదు బహుమతి అందుకుంటాయి. కాగా, 2019-21లో న్యూజిలాండ్, 2021-23లో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఈ రెండు జట్లు ఇండియాపైనే గెలవడం గమనార్హం.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143